# స్వరాజ్యం లేచిపోయింది

జాగర్లమూడి సాంబశివరావు



స్వరాజ్యం నిద్రపోలేదనడం కంటే, ఆమెకు నిద్ర రాలేదనడం సబబు.

తెల్లవారితే పరీక్ష.

మార్చి పోతే సెప్టెంబరు; సెప్టెంబరు పోతే మార్చి అనుకొని సరిపెట్టుకోడానికి వీలులేని పరీక్ష. జాకెట్లో చిట్టాలు పట్టుకు పోడానికి వీలుకాని పరీక్ష.

పాఠం ఒకటే; ప్రశ్న ఒకటే.

మంగళగిరి చేంతాడంత వ్యాసం వ్రాయ నక్కర లేదు. వ్యాకరణంతో పనిలేదు.

స్వరాజ్యం అక్కలిద్దరు, యీ పరీక్షలో సునాయాసంగా కృతార్థులై వెళ్ళారు. మరి—స్వరాజ్యం వాళ్ళని కాపీ చేస్తే పోలే?

పాపం! ఆమెకి కాపీ చెయ్యాలనే వుంది, ఆమేరకు అక్కలు ప్రోత్సహించేరు కూడాను.

కానీ—స్వరాజ్యంకూ, ఆమె మనసుకూ యిటీవల అభిప్రాయభేదాలొచ్చాయి. స్వరాజ్యం పక్షాన తల్లి పార్వతమ్మ, స్వరాజ్యం మనసు పక్షాన మేనత్త సుశీలమ్మ, నిల్చుని స్పర్ధలు పెంచారు. అలా జరిగివుండకపోతే స్వరాజ్యం యీ పరీక్షను లెక్క చేసేదికాదు.

అసలేం జరిగిందంటే—

ఆ రోజు తూర్పు ఎర్రబడకముందే, గేటు కిర్రుమనడంతో 'ఎవరా' అని, నిద్రమంచం మీంచి తొంగిచూచిన స్వరాజ్యం — 'అమ్మా! అత్తయ్యొచ్చిందే' అని,లోనికి కేకవేసి,ఎదురేగి సాదరంగా స్వాగతం పలికింది.

కుశలప్రశ్నలైన తర్వాత—'కబురూ, కాకర కాయలేకండా యిలా హఠాత్తుగా వూడిపడతా వని కలలోకూడ అనుకోలేదు'— అంది పార్వతమ్మ నిష్ఠుర స్వరంతో.

'జానొదినా, హఠాత్తుగానేవచ్చాను. మా పక్కింటి మాధవరావుగారబ్బాయి- మధు లేడూ—వాడికి యీ వూళ్ళోనే సంబంధం కుదిరింది. ఈ రాత్రికే పెళ్ళి' — అంది సుశీలమ్మ.

'అదీ విశేషం. ఐతే—పెళ్ళివారింటి అడ్రసు కోసం వచ్చావన్నమాట' — అంటూనే పెరడు వైపు తిరిగి— ఒరే రంగా? అమ్మగార్ని పెళ్ళివారింటికాడ దిగబెట్టి రారా' అని కేకేసింది.

'అంత తొందరేం లేదు వదినా — పెళ్ళి రాత్రికికదా! అత్యవసరంగా నీతోనే మాట్లాడాలి'—అంది సుశీలమ్మ అవమాన భారాన్ని సహిస్తూ.

'ఏఁవిటమ్మో అంత అర్జంటు' — ఈస డింపుగా నవ్వింది పార్వతమ్మ.

కాళ్ళకు నీళ్ళివ్వడం, కూర్చోమనడం లాంటి కనీస మర్యాదలైనా చెయ్యక, నిల బెట్టి అవమానిస్తున్న తల్లి వైఖరిని స్వరాజ్యం హర్షించలేక—'కూర్చోండత్తయ్యా' అని కుర్చీని దగ్గరగా జరిపింది.

'మీ నాన్నగారు పోయాక ఏనాడు మన గుమ్మంలో అడుగు పెట్టింది గనక—కూర్చోడానికి. ఏదో అర్జంటు పనిమీద వచ్చి వుంటుంది' —పార్వతమ్మ వ్యాఖ్యానం విని పేలవంగా నవ్వింది సుశీలమ్మ.

'ఏదో మాట్లాడాలన్నావు...' -కదిపింది పార్వతమ్మే.

'ఏ రేం లే దు. స్వ రా జ్యం పుట్టి నపుడే నా కోడలన్నారు. నువ్వేమో వేరే ప్రయత్నాలు చేస్తున్నట్టు విన్నాను. నేను నమ్మలేదనుకో. నా ఆదుర్దానాది'

'బలేవానివమ్మా. నమ్మకపోవడాని కిందులో ఏమి అఘాయిత్యం వుందనీ — నువ్వు విన్న దంతా నిజమే'

'వదినా! ఒక్కసారి ఆలోచించు'

'ఇందులో ఆలోచించడాని కేముందనీ– నా కూతురు సుఖం నేనుకాక మరెవరు చూస్తారు? ఆ వల్లకాడు లాంటి పల్లె టూళ్లో చేతులారా నాకూతుర్ని పడెయ్యలేను. పురుషలక్షణం వున్నవాడి చేతుల్లో దాన్ని పెట్టాలనుకున్నాను' — కట్టె విరచినట్లుంది పార్వతమ్మ ధోరణి.

'నా కొడుకు లక్షణంగా వ్యవసాయం చేస్తున్నాడు. కోటివిద్యలు కొండకే లోకువ. నీకూతుర్ని పువ్వుల్లో పెట్టుకుంటాంవదినా. కూతుళ్ళులేని నాకు అది కూతురులాంటిది. వాడికి స్వరాజ్యం అంటే ప్రాణం'

'మరి. మా స్వరాజ్యానికి ప్రభాకరం అంటే బొత్తిగా సరిపడదే'

సుశీలమ్మ ముఖం చిన్నబోయింది.

'కావాలంటే దాన్నే అడుగు'— పెరట్లోకి తిర్గింది పార్వతమ్మ.

అందాక గుమ్మంచాటున నిల్చుని వింటున్న స్వ రా జ్యం, తన గదిలోకి జారుకుంది. సుశీలమ్మ దాపుకు వెళ్ళి అడిగింది—'ఏమ్మా! మీ అమ్మ చెప్పిందంతా నిజమేనా?'

స్వరాజ్యం వంచినతల ఎత్తలేదు.

'నీసుఖం కోరేదాన్ని. నాదగ్గర దాపరికం ఎందుకమ్మా! వాడు పోరుపెడితే యిలా వ చ్చా ను. ను వ్వు లే ని జీవితం తన కొద్దంటున్నాడు'

స్వరాజ్యం తలెత్తి మేనత్త కళ్ళలోకి చూచింది.

'ఏడుస్తున్నావా! ఎందుకమ్మా! నీకిష్టమైతే ఎవరడ్డొచ్చినా నా కోడలిగా చేసుకు తీర్తాను' స్వరాజ్యాన్ని అక్కున చేర్చుకుంది సుశీలమ్మ.

'నన్ను క్షమించత్తయ్యా! ఇ ప్ప డే మీ చెప్పలేను. నన్నాలోచించుకోనివ్వండి'— అంది స్వరాజ్యం.

'బాధపడకమ్మా. బాగా ఆలోచించుకొన్న తర్వాతనే నిర్ణయానికి రావడం మంచిది. నీకు శుభం, సుఖం కలగాలి' అని, ఆశీర్వదించి, సూట్‌కేసు అందుకొని; పార్వతమ్మతో చెప్పి, గేటుదాటింది సుశీలమ్మ.

* * *

'పెళ్ళి' అనే పాఠాన్ని తల్లి, మేనత్త వేర్వేరు విధాలుగా బోధించారామెకు.

ఒక్కటే ప్రశ్న; సమస్యలాంటి ప్రశ్న!

(ఇది వున్నవాడినే తెలివిగల వధువు ఎన్ను కొంటుంది-ధనం, గుణం)

ఎంత తేలికైన సమస్య!

నిజానికిది సమస్యకాదు వరం కోరుకో మనడం లాంటిది — అల్లం కావాలా, బెల్లం కావాలా ?అని అడిగినట్లు.

మనిషితో మనసు విభేదించి, ఘర్షణపడి నప్పడే-వరం కోరుకోవడం కూడ ఒక పరీక్ష అవుతుంది.

స్వరాజ్యం బద్ధకంగా ఒడలు విరుచుకుని, దిండును కావులించుకుని, బోర్లగా తిరిగి గట్టిగా కళ్ళు మూసుకుంది. అలాగట్టిగా కళ్ళు మూసినప్పుడల్లా మనోనేత్రం మ రిం త విశాల మవుతుంది.

* * *

రంగు రంగుల పూలు పరిచిన బాటమీద నడుస్తోంది స్వరాజ్యం. ఉన్నట్టుండి పూల బాట అంతమై దానికి అడ్డంగా అటూ యిటూ రెండు బాటలు వెలిసాయి.

ఎడమవైపు రోడ్డు మొగలో బస్సొకటి ఆగివుంది. కండక్టరు త్వరగా ర మ్మ ని పిలుస్తున్నాడు. కుడివైపు డొంక మొగలో రెండెడ్లబండి నిలచివుంది. అందులో చెలకోల పట్టి కూర్చున్న యువకుడు చిర్నవ్వుతో బండెక్క మంటున్నాడు.

తను తప్పక ప్రయాణం చెయ్యాలి. వెను తిరిగి పోడానికి వీల్లేదు. రోడ్డు బారుగా చూచింది; దూరాన మిన్ను తాకే మేడలు, ఫ్యాక్టరీల గొట్టాలు కనిపించాయి డొంక బారుగా చూచింది; పచ్చని ప్రకృతి కనుల పండుగ చేసింది.

అటు రోడ్డు; యిటు డొంక

అటు బసు; యిటు బండి

అటు నాగరికత; యిటు ప్రకృతి

తన ప్రయాణం ఎటు? తన బాట ఏది?

'పోవే బస్సెక్కు'—గద్దిస్తోందిపార్వతమ్మ.

'రామ్మా బండెక్కు' — పి లు స్తోం ది సుశీలమ్మ.

స్వరాజ్యం దిగ్గు న లే చి, కూ జా లోంచి మంచినీళ్లు గ్లాసులోకి ఒంపుకుని గడగడ తాగేసింది. అస్తవ్యస్తంగా తయారైన శయ్యను సరిచేసి, జడను వక్షం మీదికి లాక్కుని, మెల్లగా వెల్లకిల ప డు కు ని, సుస్థితంగా కళ్ళు మూసుకుంది.

మనోనేత్రం ముందు మరో దృశ్యం మసక మసకగా కదలాడింది.

రమణి బియ్యంలోరాళ్లేరుతూంది.రంగడు దొంగచాటుగావచ్చి దానికళ్ళు మూసాడు. రమణి వి సు రు గా వాడి చేతులు లా గే సి— 'జాకీటుముక్క తేలేకపోనాదు గాని, సరసాని కొచ్చిండు' అంటూ మూతి విరిచింది.

'మాపటేలకల్లా తెస్తే నేసూదు మల్లా'— రంగడు పతిజ్ఞ చేసాడు

రమణి ముసి ముసిగా నవ్వి- 'పో... పోరా

## నా క వి తా! నా క వి తా!!

వా ణి రం గా రా వు.

కట్ల కడపటి స్థితిలో
కన్ను మూయబోతున్న
నాలో
మృత్యువు చేస్తున్న
సవ్వడి నుండి సచేతనంగా
జనించావు
నీరవ నిస్తబ్ద నిశీధిలో
ఒంటరినై
తుంటరి తలపోతల నడుమ
తెగువలేక చిక్కినపుడు
అండగా ఆత్మీయంగా
నిలిచావు
మనో విపంచినుండి
జాలువారిన రాగ స్రవంతిలో
పట్టుకోలేక కొట్టుకుపోతున్న నాకు
ఆసరాగా నిలచావు
ఎదలోపలి వేదనంకూ
కదిలే పలు గ్రాహాలకూ
మూగపోయిన నా ఎదలో
రూపవిహీనమైన
కోటి భావాలకు
రూపునై
నాలోని చూపునై
మెరిశావు
నా చేతనే, నా నోటనే పలికించావు-
నా కవితా! హో...

బడాయి బచ్చా'అంటూ, పైటసరిచేసుకుంది.

చిటారు కొమ్మన మిఠాయి పొట్లాన్ని అందుకోలేకపోయిన అర్భకుడిలావెళ్ళిపోయాడు రంగడు.

'అదేమిటే, వాణ్ణి అలా కసరి కొడలావ్. మొదటి మొగుణ్ణి వొదిలి మూణ్ణెల్లయిందో లేదో–అప్పుడే మూడోవాణ్ణి చూసుకుంటున్నావేమిటే?'–పార్వతమ్మ దీర్ఘాలు తీస్తూ లడిగింది–వంటింట్లోంచే.

''మీరు బలేవోరండమ్మగోరూ! నా నిడిసి పెట్టిన యీరిగాడు వుత్త సోమారినాయాలు గదుండి! పొద్దస్తమానం హొటేల్లో రెక్కలిర్చుకుని, తిన్నంత తిని, పుత్తసేరులో గుడిసికొచ్చేవోడండి! ఆర్నెల్ల కాపరంలో వక్క జాకీటు ముక్క తెచ్చిన పాపాన పోయిండా! యీడు... రంగడు అట్టాంటోడు కాదుండి! నెలకో జాకెటు ముక్క తెచ్చిస్తడు.'

'వీడితాగుడికి, నీ జాకెట్లకీ డబ్బెక్కడిదే?'

'సగం రేతిరిదాకా రిక్సా లాగొస్తడండి'

'ఐతే మరి– వాణ్ణి అలా కసురుకుంటావెందుకే?'

'యీ మొగనాయాల్ల సంగతిమీకుతెల్దండి. యీరిగాణ్ణి అబ్బిరంగ సూడబట్టే అట్టా సొమార్తైండు–'నవ్వుతూ చెప్తోంది రమణి– రంగణ్ణి తనెలా దారికి తెచ్చిందీ సోదాహరణంగా వివరిస్తూ...

*           *           *

తగుమాత్రం ఆర్జన లేదన్న సాకుతో ఒక భర్తను వదలివేసిన రమణి, రెండవ భర్తను

## స్వరాజ్యం లేచిపోయింది

లౌక్యంగా ఆర్జనపరుణ్ణి చేయగలిగింది. తక్కువజాతి స్త్రీ కాబట్టి అసమర్థుడైన భర్తను అవలీలగా విడిచిపెట్టింది. మరి తమ వంటి దైతే? ఈ ప్రశ్నకు జవాబుగా స్వరాజ్యం తాలూకు జ్ఞాపకాల తెరపై మరో దృశ్యం–రంగులలో పడింది.

భోజనాల గదిలో చిన్నక్క సామ్రాజ్యం, భాస్కరం బావతో ముచ్చట్లాడులోంది.

'ఎవరండీ ఆ పెద్దమనుషులు?'

'ఖద్దరు పంచెలో బొజ్జను దాచుకున్న పెద్దమనిషి ఎమ్మెల్యేగారు. ఆయన వెంట బాడీగార్డులా వున్న గిరజాల జుట్టువాడు స్కిల్‌గేమ్స్ ప్రొప్రయిటరు. పేరుకు వాడు ప్రొప్రయిటరైనా. మూడొంతుల పెట్టుబడి ఎమ్మెల్యేగారిదే'

'రాత్రి జరిగిన కొట్లాట సంగతేనా మాట్లాడుతూంట?'

'కనిపెట్టేశావన్నమాట!' –చిన్నక్క చెక్కిలి నొక్కాడు బావ.

'ఇప్పుడు మీరేం చెయ్యాలట?'

'కేసును తిరకాసు చెయ్యాలట'

'వెధవ స్కిల్‌గేమ్సూ వీళ్ళూను. మొన్నటికి మొన్న ఒక విద్యార్థి కాలేజీ ఫీజు జూదంలో పోగొట్టుకుని, రైలు పట్టాలను శరణు జొచ్చాడు. రాత్రికి రాత్రేమో రైటింగులో రౌడీల చేతుల్లో చావుదెబ్బలు తిని పదిమంది పౌరులు ఆస్పత్రి పాలయ్యారు. ఎటొచ్చీ ఎమ్మెల్యేగారు స్వయంగా వచ్చారు కాబట్టి ఫీజు రెట్టింపు చేయండి'

అర్ధాంగి సలహాకు ఉబ్బి తబ్బిబయిన ఎస్. ఐ. భాస్కరం అలవోకగా ఆమెను చేరదీసి– 'ఈ రాత్రి 8 గంటలకు ఎమ్మెల్యే గారి భార్య, లేడీస్ క్లబ్బుదగ్గర నిన్ను కలుసుకుంటుంది–'అన్నాడు రహస్యం చెప్తున్నట్టు.

*           *           *

మగాళ్లందరు చిన్నబావలాగ సతివ్రతులు కారు కదా! అప్పుడేం చెయ్యాలి? రమణిని ఆదర్శంగా తీసుకోవలసిందేనా?

ఈ ధర్మ సందేహానికి సమాధానంగా మరొక దృశ్యాన్ని స్వరాజ్యం లీలగా చూడగలిగింది.

పెద్దక్క సౌభాగ్యం సుందరం బావతో ఘర్షణ పడుతూంది.


'మీరు మరీ వాసి చెడిపోయారు. ఇంట్లో పై మనుషులున్నారన్న ఇంగితం కూడ లేకపోయె సినిమాకు టైం అయిందని నేను ఫోను చేస్తే, ఆఫీసరు గారితోకలసి డిన్నరుకు పోతున్నానని బొంకి, ఎవత్తినో వెంటేసుకొచ్చి కొంపలోనే కులుకుతున్నారా?'

'అది కులకటం కాదే, రిహార్సల్ నీకు మతిమరుపుజాస్తి. మాఆఫీసరు గ్రంధసాంగుడని చెప్పానా! ప్రమోషన్ కోసం ఆయనకిదొక ప్రెజెంటేషన్ అది నా బంధువుల తాలూకు మనిషైనట్టూ, ప్రత్యేకంగా తన కోసం రప్పించినట్టూ, నాటకం ఆడి సమర్పించాను ఆ నాటకం రిహార్సల్ కోసమే యింటికొచ్చాం. మీరేమో సినిమాకని వెళ్ళి, పానకంలో పుడకల్లా వచ్చేస్తిరి. మొత్తానికి పని పూర్తయిందనుకో! మా ఆఫీసరు ఆ పిల్లని చూచి, దొండపండు దొరికిన కాకిలా పొంగిపోయి, నాకు షేక్ హేండిచ్చాడు మనకి వచ్చే నెలలో ప్రమోషన్ గ్యారంటీ పై నెలలో స్కూటర్... ఆ పై నెలలో రవ్వల నెక్లెస్...'

'ఇక చాల్లే సరసం ఏం మగాళ్ళురా బాబూ'–గదిలో దీపం ఆర్పేసింది సౌభాగ్యం.

*           *           *

ఆ రోజు బావరానంటే, అక్క, తను సినిమాకు బయల్దేరిన మాట నిజమే ఐతే–హాలుదగ్గర 'హౌస్ ఫుల్' బోర్డు వెక్కిరించింది. ఇతర సినిమాలన్నీ చూచినవే అందువల్ల హోటల్లో కాఫీగ్రోలసేవించి, యింటికి చేరేసరికి లోపల ఓ అమ్మాయితో బావగారి రిహార్సల్ సాగుతోంది. వాడిపోయిన



ముఖంతో తలుపుతట్టిన అక్కకు, ఆ అమ్మా యిని తన ఆఫీసు మనిషిగా పరిచయం చేసి, అర్జంటుపని వుందంటూ ఆమెతో సహా బైటికి వెడలి పోయాడు ఆ రాత్రి అక్క తనతో అధికంగా మాట్లాడలేదు అర్ధరాత్రి సమయంలో అక్కా బావల మధ్య జరిగిన పై సంభాషణ స్పష్టంగా వినగలిగింది

భర్త ఎంత ప్రయోజకుడైనా, అర్జన పరుడైనా— అలా ద్రోహం చేస్తుంటే—తనైతే ఓర్చుకోగలదా ?

ఓర్చుకోనక చేసేదేముంది ? కడుపు చించుకుంటామా ! కాపురం కాల్చుకుంటామా ! తాళిబొట్టును తల్చుకుంటూ సర్దుకు పోవాల్సిందే ! సాధ్వీమణి సుమతి కుష్ఠు భర్తను వేశ్యావాటికకు మోసుకెళ్ళిందంటే—తాళిబొట్టుకోసం కాదూ ?

'కాదు'— అనగలిగే ధైర్యం ఒక్క సరళకే వుంది అది ఒట్టి పెంకెఘటం కటక నిజాన్నికూడ ఒక్కోసారి ఓ పట్టాన ఒప్పుకోదు దాంతో చేసిన స్నేహంవల్లనే తనకు తర్కం అబ్బింది లేకుంటే కిమ్మనకుండా అమ్మచూపిన వాడిముందు తలొంచి తాళి కట్టించుకునేదే

సరళ వాదం తల్చుకున్నప్పుడల్లా నవ్వొస్తుంది, ఆ నవ్వు వెనక తర్కంకూడ తన్నుకొస్తుంది

కుష్ఠుభర్తతో కూడికను ఏవగించుకున్నది కనుకనే సుమతి వేశ్యను ఆశ్రయించిందని సరళ వాదం ఒక విధంగా అది సబబైన వాదమే ననిపిస్తుంది

సుమతిలాగే పెద్దక్కకూడ స్వార్ధదృష్టి లోనే బావను సహిస్తోందేమో ! బావకు ప్రమోషన్ రావాలి, అందుకోసం ఆఫీసర్‌ను మెప్పించాలి ఆ ప్రెజంటేషన్ తనే కావలసి వస్తే ప్రమాదం కదూ ! అందుకే భర్తను మందలించలేక పోయిందేమో ?

ఆలోచించేకొద్దీ — భర్తను ఎన్నుకోవడం, అమ్మచెప్పినంత సులభమూ కాదు, అత్తయ్య తేల్చినంత తేలికా కాదనిపిస్తుంది

ఆదర్శంకోసం 'గుణం'కు ఓటేద్దామనుకుంటే — దాన్ని గుర్తించడమెలాగో బోధపడ్డంలేదే !

ఏమో ! ప్రభాకరం బావ మాత్రం సత్యహరిశ్చంద్రుడా ! ఆమాటకొస్తే — హరిశ్చంద్రుడులాంటి మగవాళ్ళంటే తనకు అసలే మంట దర్మరాజైనా—అంతే ఒకరు భార్యను అమ్ముకుంటే, మరొకరు అర్ధాంగిని జూదంలో ఒడ్డారు వీళ్ళకంటే పెదబావ నయంకదూ !

ఈ క్లిష్ట సమయంలో సరళ వుంటే, ఉపాయం చెప్పిఉండేది దానికి నెల్లాళ్ళాయె పెళ్ళై హాయిగా హనీమూన్ అనుభవిస్తోంది

దానికేం, ధనం, గుణంకాక, ప్రేమా గట్రా కలిసివున్న మేనమామ కొడుకును కట్టుకుంది సలహా అడిగితే — తననే ఆదర్శంగా తీసుకోమంటుందేమో !

ఈ నూతేండ్ల పంటగురించి యితరుల సలహాలు తీసుకోకూడదు పూర్వం రాజకుమార్తెలు పోటీలు—అవీ పెట్టి స్వయంగా వరించే వాళ్ళుట !

ఇంతకూ తను ప్రభాకరం బావను ప్రేమించిందా ?

ఈడేరిన తర్వాత ఒకే ఒకసారి బావను ఏకాంతంలో కలుసుకున్నట్టు గుర్తు, అదీ పొలంలో అనుకుంటాను ఔను, పొలంలోనె

'రేపె వూరెళ్ళేది' — అంది తను రామ్మనగ చెట్టును పరీక్షగా చూస్తూ

'మళ్ళెప్పుడొస్తావ్' పూహించని ప్రశ్న వేశాడు

'నీ పెళ్ళప్పుడు ' నోరు జారిందను కుని నాలిక్కర్చుకుంది

'నిజంచెప్పు రాజ్యం ! నేనంటే నీకు '

'చచ్చేంత భయం బాబూ ' అనేసింది చటుక్కున

'అబ్బో ! బల్లి పిల్ల ! అందుకేనేమో ఒంటరిగా నావెంటొచ్చింది ' అంటూ, అలా అలా తాకాడో లేదో అత్తిపత్తిలా ముడుచుకుపోయింది

అంతలో అత్తయ్యరావడం, తను ఆమెతో కలిసి ఇంటికి పోవడం జరిగిపోయింది అదే ప్రేమవుతుందా ? సరదాగా బావామరదలు ఆడుకునే సరసం కాదూ ? అంత

(42 వ పేజీ చూడండి)



చూచింది. ఒళ్ళు ఎంత నలుపో పళ్ళు అంత తెలుపు. నవ్వినప్పుడు — అమాస రేయిలో నెలవంక ఉదయించినట్లుంటుంది.

'మీకేమ్మా! మీరు గట్టెక్కినవాళ్ళు; ఏమైనా అంటారు మీ నాన్నే వుంటే, చిన్నదాన్నికూడ గొప్పింటి కోడలుగా పంపే వారే! కూడబెట్టిందంతా మీ యిద్దరి పెళ్ళిళ్ళకే వూడ్చియిచ్చాం. నాఅదృష్టంకొద్దీ అయినవాళ్ళు వెతుక్కుంటూ వచ్చారు. అల్లుడైనా కొడుకైనా వాడే అనుకుంటాను' —అంటూ, ముక్కు చీదేసింది అమ్మ.

బావగార్లు కలుగ జేసుకుని, అమ్మను ఊరడిస్తూ, అక్కయ్యలను మందలించారు. అంతటితో ఆనాటి రభస ముగిసింది.

నిజంగా అమ్మ దూరదృష్టి ఎంతగొప్పది! వాస్తవానికి అక్కయ్యల పెళ్ళిళ్ళు నాన్నగారు చెయ్యలేదు ఆయన తెచ్చిన సంబంధాలలో కొన్నింటిని అమ్మే త్రిప్పికొట్టింది. అమ్మకు ముందుగా పురుషలక్షణం నచ్చాలి; తర్వాతనే ఆస్తిపాస్తులు. నెలజీతం కాదు ముఖ్యం; పై సంపాదన.

పూట పూటకు ధరలు అంచె లంచెలుగా అంతరిక్షంలోకి దూసుకు పోతున్న యీ రోజుల్లో— పరిమిత సంపాదనతో సామాన్యులుపడుతున్న బాధలు తను చూడ్డంలేదూ!

ఎదురింటి వెంకాయమ్మ భర్త హైస్కూలు టీచర్. ఆ ముష్టి జీత మైనాసకాలంలో అందదు పాపం! చంటాడికి పాలడబ్బా కొనేందుకు డబ్బులేక అభిమానం చంపుక అమ్మను అప్పు అడిగింది. ఆ డబ్బుతో ఆమెభర్త మార్కెట్టుకు వెళ్ళే సరికే డబ్బారేటు పెరిగింది. ఆబ్లాక్ మార్కెట్టుకు భయపడి పిల్లాడికి తనే పాలివ్వసాగింది. ఒక్కనెలకే బక్కదైపోయింది. అందచందాలు అదృశ్యమయ్యాయి.

అలాంటి పరిస్థితులకు తను తట్టుకో గలదా? ప్రభాకరం బావను వరిస్తే— తన అందచందాలకు గ్యారంటీ వుంటుందా? అక్కయ్యలవలె తను క్లబ్బులకు వెళ్ళాలన్నా, సుఖాలు పొందాలన్నా, అమ్మ మాట జవదాట రాదు—

ఇంచుమించు ఒక నిర్ణయానికి వచ్చిన స్వరాజ్యం—నిశ్చింతగా నిద్రను ఆహ్వానించింది, ఆ లించింది.

## స్వరాజ్యం లేచి పోయింది

అంతలో వేపచెట్టు మీద కలకలం.


స్వరాజ్యం పక్కమీద ఒత్తిగిలి కిటికీలోంచి పెరట్లోకి చూచింది. చీకటి పలచబడుతూంది. చెట్టుమీద కోతులు కాబోలు గంతులు వేస్తుంటే, కాకులు గోల చేస్తున్నాయి.

వంటయింట్లోంచి పార్వతమ్మ రంగడికి చివాట్లు వడ్డిస్తూ, రమణికిపనులు పురమాయిస్తోంది.

పాలమనిషి గేదెను తోలుకొచ్చి పెరటి గుమ్మం దగ్గరనిలిపి, బిగ్గరగా కేకపెట్టింది. రంగడు ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చి— 'యియ్యాల సుట్టాలొస్తున్రు. సేరున్నర పోయ్' అన్నాడు.

'ఏందబ్బా.. కత'—అంది పాలమనిషి.

'సిన్నమ్మ గోరికి లగ్గం పెట్టుకుంటుండారు'—రంగడి జవాబు.




'అల్లుడిగోరిదేవూరు; ఏం పని?'— పాల మనిషి ప్రశ్న

'అమ్మగోరి సొంతూరే; అయినోళ్ళే; ముంచి పోల్‌టీలో వుద్దోగం. కల్తీ పాలమ్మే నీలాటోళ్లని పట్టుకునే వుద్దోగం'

—రంగడు కిసుక్కున నవ్వాడు.

'ఓర్నాయినో! అట్టైతే ప్రమాదమే'— అని, క్షణమాగి 'ఏటబ్బా :.. పాలు సాలవే'— అంది పాలమనిషి.

పార్వతమ్మగారు అటుగావచ్చి— 'ఇదుగో! వెంకమ్మా! చుట్టాలొస్తున్నారు. నువ్వ ఎలాగో సర్దుబాటు చేసుకుని, అర్ధశేరు అదనంగా పోసిపో'—అని, తిరిగి వంటగదికేసి నడిచింది.

వెంకమ్మ సణుగుతూనే తపేళాను రంగడి కిస్తూ, బొడ్లోంచి ఏదోతీసి, వాడిచేతిలో పెట్టి— 'ఊఁ... తపేళా కడుక్కురా' అంది.

రంగడు తపేళా కడుగుతుంటే, రమణి అడిగింది—'ఏంది మావా! జాగర్తగా దాసుకుంటుండావ్?'

'అరవమాక ... అద్రూపాయ్' — రమణి చెవిలోవూది, తపేళా వెంకమ్మ కందించాడు రంగడు.

వెంకమ్మ పాలు పితికేటప్పుడు వచ్చే శబ్దం—స్వరాజ్యానికి అపసవ్యంగా తోచింది. సందేహంలేదు; రంగడు తపేళాలో నీళ్ళుంచాడు.

స్వరాజ్యం మంచందిగి, వంట గదిలోకి వెళ్ళి, అమ్మతో గుసగుసలాడి, పెరట్లోకి వచ్చేసరికి, పాల తపేళాతో ఎదురొచ్చేడు రంగడు.

స్వరాజ్యం రమణిని సమీపించి— 'ఈజెర్సీ జాకెట్టు నీకెంతో బావుంది; ఎప్పుడు కొన్నావేమిటి?'—అంది మెచ్చుకోలుగా.

'మా మావ తెచ్చిండు...నిన్న' గర్వంగా చెప్పింది రమణి.

'మీ మావకేం మహారాజు. నీళ్లని పాలు చెయ్యగలడు. అరకిలో వంకాయల్ని కిలో చెయ్యగలడు. ఆ కమిషన్ తోనే పెళ్ళానికి జల్సా చెయ్యగలడు'—

స్వరాజ్యంవేసిన బాణాలురమణికి సూటిగా తగిలాయి.

'అన్నాయం సిన్నమ్మగోరూ! ఆడు అట్టాంటోడు కాదు'— అహం దెబ్బతిన్నట్టు చూచింది రమణి.

పాలను పరీక్షించిన పార్వతమ్మగారు చీపురు కట్టతో రంగ ప్రవేశం చేసి — 'పోరా దొంగ వెధవా' — అని, రంగడికి రెండు వడ్డించేసరికి, రమణి నోరు చేసుకుంది.

'యెదవా గిదవా అంటే మరియాదుండదమ్మగోరూ?'

స్వరాజ్యానికి కోపం కట్టలు తెగింది.

'మొగుడు దొంగైనందుకు బాధలేదుగాని వెధవా అంటే పొడుచుకొచ్చిందే పౌరుషం.'

'అద్రూపాయ్‌కి ఆసపడినోడు యెదవైతే, వందలూ, యేలూ దోసుకునేవోల్లు యెదవన్నెదవలు. సిన్నమ్మగోరూ: ఇల్లిల్లు తిరిగే వోల్లం. గొప్పోల్ల గోత్రాలన్ని మా కెరికేనండి. మీ బావయ్యల బతుకెట్టాంటిదో, రేపు రాబొయ్యే మీ ఆయన బతుకేందో —

మాకూ తెల్సు అల్లంతా పెజిల్పి దోసు కుండే దొరగార్లు, కూటికి లేనోళ్లం పైసలు తిస్కుంటే యెదవలం, యిదే ఏంటమ్మా — మీ సదువుకున్నోళ్లు సెప్పే న్యాయం ?'

— దులిపి పారేసింది రమణి

స్వరాజ్యం అవాక్కయి నిలబడింది పార్వ అమ్మగారు నోరు పెద్దది చేసి, యిరుగు పొరుగును పోల్చుకుంది

పక్కింటి పంకజం వచ్చి రావడంతోనే, రమణితో లడాయి పెట్టుకుంది

'నీ దొంగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదే! ఇందుకేగా నిన్ను నేను పన్లోంచి తరిమేసింది! పార్వతమ్మగారు నేను చెప్పినా వినుకోలేదు — అంటూ జనంవైపు తిరిగి 'పీడకి యిదే నేర్పి వుంటుందండి'—అని, ఆరోపించింది

రమణి, పంకజం ధాటికి పారిపోలేదు

'పంకజమ్మగోరూ! మీ సంబడం మాకు తెల్దేంవిటి! బీదోల్లకి రాల్లబియ్యం కొల్చి, కల్తీ సరుకులియ్యటం దొంగతనం కాదేటి? ఎన్ని తప్పులకు గొంతులు కలిపి సంచుకుంటుం డాడు మీ దంత వకటే జాతం — అని, ఎంచినట్టుగా చూచి రంగు చెయ్యి పట్టుకు లాక్కుపోయింది రమణి

'మీదంతా ఒకటే జాతి — అనే మాట స్వరాజ్యం చెవుల్లో ప్రతిధ్వనించింది అంటే మేమంతా తనకంటె హీనులమని దాని తాత్పర్యమా?

కానేమో? ఎది కూటికిలేక మొగుడి మోసాలను ప్రోత్సహించింది మరి తాము? న్నది చాలక, తిన్నది అరగక అక్రమార్జనకు ఆశపడుతున్నామా!?

తర్కించుకొన్న కొలది స్వరాజ్యానికి — భారత మహిళాలోకమే కలుషిత మైనట్లని పిస్తోంది దేశంలో ప్రతి అనర్థానికి మహిళ బాధ్యులం వుందా? అనే సంశయం కలుగు తోంది పూర్వం—పురుషుల చేతుల్లో స్త్రీలు కీలుబొమ్మలన్నారు మరి నేడో? అన్ని రంగాలలో ముందడుగులో వున్న స్త్రీ జాతి హస్తాలలో పురుషుడు ఎండి బొమ్మలా!

ఆరోజు చిన్నక్కతో లేడీస్ క్లబ్బుకు వెళ్ళినప్పటి సంఘటనలు, సంభాషణలు నెమరువేసుకుంది స్వరాజ్యం అక్కడ అక్క ద్వారా తనకు పరిచయమైన ప్రతి గృహిణి — పతి అవినీతికి హారతి పట్టేవుండ్వారా, విలాస జీవితం అనుభవిస్తున్నదే అప్పుడది వాళ్ళ గొప్పతనంగా, అదృష్టంగా భావించింది—తను

తన కొడుకు లంచగొండి కావాలని తల్లి, తన భర్త అక్రమార్జనకు పాల్పడాలని భార్య, తన వరుడు అవినీతి పరుడు కావాలని వధువు —మనసార కోరుకొనే దేశంలో నీతిక చోటె క్కడ? జాతికి నీరెక్కడ?

స్వరాజ్యం తల తిరిగిపోతోంది

దేశంలో నిర్విఘ్నంగా సాగుతున్న అవినీ క్రతువుకు అక్కయ్యలంతే తమా, ఒక సమి కావలసిందేనా?


# మీరు బలహీనముగా వున్నప్పుడు, మీకు దగ్గు జలుబులు వదిలేటట్లు కనిపించదు

దీనికి పరిహార మేమిటంటే దగ్గు జలుబులను ఎదు ర్కొనేటప్పుడే, శరీరపు రోగనిరోధక శక్తిని పెంపొందించాలి ఎర్ర లేబుల్ కల వాటర్‌బరీస్ కాంపౌండ్ మాత్రమే ఈ రెండు పనులను ఒకే సమయములో చేయగలదు అది దగ్గు జలుబులకు ఉపశమనము కలిగిస్తుంది మరియు బలహీనతను పోగొట్టి శక్తిని పెంపొందించును ఇప్పుడు 2 సైజులలో లభిస్తోంది




శక్తి, ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు

## వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎర్ర లేబుల్

అత్యంత నమ్మకమైన కుటుంబ టానిక్

వార్నర్ లాంబర్ట్ వారి ఉత్కృష్టమైన తయారీ



## స్వరాజ్యం లేచి పోయింది

స్వరాజ్యం పిచ్చిగా జుట్టు పీక్కుంది. శయ్యమీద పడి అసహనంగా దొర్లింది.

'ధనమా – గుణమా' అనే సమస్యలోని గూఢార్థం రమణి తిట్లద్వారా, స్వరాజ్యానికి అర్థమయ్యే సమయానికి సూర్యోదయమైంది.

నూతనోత్సాహంతో బాలభానుని దర్శించిన స్వరాజ్యం లేచి కూర్చుని–'నేను అవినీతిని వరించను' అని, పిడికిలి బిగించి శపథం చేసింది.

'ఏమిటే...నీలో నువ్వు గొణుక్కుంటున్నావు! పెళ్ళివారొచ్చే వేళవుతోంది. లేచి తల స్నానం చెయ్' –ఆదేశిస్తూ సమీపించిన పార్వతమ్మగారు, కూతురి వాలకాన్ని చూచి–'పొద్దున్నే వెధవ గోలతో మనసు పాడుచేసుకున్నట్టున్నావు; లేచి పద' – అంది అప్యాయంగా.

'పోతున్నానమ్మా; లేచిపోతున్నా'నంటూ, మంచం దిగిపోయింది స్వరాజ్యం...అంతే.

* * *

మరునాటి నుండి పార్వతమ్మగారు – ఎవరెదురైై ఏమడిగినా–'నాచిన్నకూతురుస్వరాజ్యం లేదూ. అది దాని మేనత్తతో లేచిపోయింది' –అని, కసిగా చెప్పడం ప్రారంభించింది.



స్వాతంత్ర సమరయోధురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి. అత్యంత ప్రముఖ ప్రజాసేవకురాలు, ఆచార్య కృపలానీ సతీమణి అయిన శ్రీమతి సుచేత కృపలానీ గారు డిసెంబరు 1వ తేదీన న్యూఢిల్లీలో గుండెజబ్బుతో కాలధర్మం చెందారు. ఆమె వయస్సు 67 సంవత్సరాలు.


30 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు:
రా అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్ 38544.


ప్రశ్నావళికి తమ సందేహాలు పంపేవారు కవర్ పై లేదా కార్డు పై శీర్షిక పేరు వ్రాసి, సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకే తమ సందేహాలు పంపాలి.

సం.

## అవీ–ఇవీ–అన్నీ

### వి. ఫి. సో. చిత్రోత్సవం

విజయవాడ ఫిలిం సొసైటీవారు తమ మొదటి వార్షికోత్సవ సందర్భంగా జాతీయ సమైక్యతా చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేశారు.

ఈ చిత్రోత్సవంలో మొదటి చిత్రంగా డిసెంబర్ 1వ తేదీన స్థానిక శ్రీవెంకటేశ్వరాథియేటర్‌లో 'ఎడకల్లు గుడ్డ మేలె' (ఎడకల్లు కొండ మీద) అనే కన్నడ చిత్రాన్ని ప్రదర్శించారు.

అరిషడ్వర్గాలు కొన్నిబలహీన క్షణాల్లో విజృంభించి మనిషి పతనానికి ఎలా దోహదం చేస్తాయో నిరూపించే కథ యిది. చక్కని సాంకేతిక విలువలతో, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రం కన్నడ చిత్ర రంగంలో సంచలనాన్ని సృష్టించింది. కథానాయికగా జయంతినటన ప్రేక్షకుల హృదయాల్లో పది కాలాలపాటు నిలిచే విధంగా ఉంది.

ఈ చిత్రోత్సవంలో మొత్తం 6 వివిధ భాషా చిత్రాలని ప్రదర్శించడానికి ఏర్పాటు చేశారు.

—మాధవ్


మీకు సంతానం లేదా ?

ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంతానదోష నివారణకు
ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి – 2



లిచెన్‌సా
వాడండి


### రాష్ట్ర ఫిలిం అవార్డుల కమిటీ

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావును రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం అవార్డుల కమిటీతో సభ్యునిగా నియమించారు.


Printed and Published by S NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna